

10కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త
2లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు!
2లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 15 - 05 - 2025 | సంపుటి : 15 | సంచిక : 282 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత

- ఇండియన్ ఆర్మీ హుంకారానికి తలొగ్గిన పాక్
- గొప్ప మనసు చాటుకున్న భారత్..
- పాక్ రేంజర్‌ను వదిలేసిన ఇండియన్ ఆర్మీ

న్యూఢిల్లీ - నీలగిరివార్త :

భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం కొనసాగుతోంది. ఈ క్రమంలో.. భారత్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా.. 2025 ఏప్రిల్ 23న అనుకోకుండా బోర్డర్ దాటడంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ షాను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఇండియన్ ఆర్మీ పాక్ తో చర్చలు జరుపుతుంది. ఈ నేపథ్యంలో.. పాక్ రేంజర్ల అదుపులో ఉన్న జవాన్ పూర్ణమ్ కుమార్ షాను భారత్‌కు అప్పగించారు. బీఎస్ఎఫ్.. జవాన్ పూర్ణమ్ సాహును అటారీ బార్డర్ వద్ద సరిహద్దు దళాలకు పాక్ అప్పగించింది. దీన్ని బీఎస్ఎఫ్ అఫిషియల్‌గా తెలిపింది. బీఎస్ఎఫ్ 182 క బెటాలియన్ కు చెందిన పూర్ణమ్.. పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ సెక్టార్ లో.. విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన ఏప్రిల్ 23న సరిహద్దు వద్ద కొంత మంది రైతులతో కలిసి గస్తీ కాస్తుండగా..

మిగతా 2వ పేజీలో..

# పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటం

- రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా?
- మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూర్ఖపు చర్య
- నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడమేంటి?
- బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు
- మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా?
- 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు
- కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్- నీలగిరివార్త :

మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు

మిగతా 2వ పేజీలో..

## భారత న్యాయపీఠాధిపతిగా జస్టిస్ గవాయ్

- 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్
- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి
- పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని
- 2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు






న్యూఢిల్లీ - నీలగిరివార్త :

న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో

మిగతా 2వ పేజీలో..

## 6వేల మంది ఐటీ ఉద్యోగులు ఇంటిబాట!

- టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కీలక నిర్ణయం
- ఆర్థిక భారం దించుకునే పనిలో యాజమాన్యం
- 3 శాతం ఉద్యోగులను తొలగిస్తున్న సంస్థ



న్యూఢిల్లీ- నీలగిరివార్త :

ఇటీవల గూగుల్ లేఆఫ్స్ తర్వాత ఇప్పుడు మరో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఉద్యోగులను తొలగించనుంది. 6000 మంది ఉద్యోగులు అంటే మొత్తం ఉద్యోగులలో దాదాపు 3 శాతం మందిని మైక్రోసాఫ్ట్ తొలగించనుంది. ఇందులో అన్ని స్థాయిల ఉద్యోగులు ఉండనున్నారు. ఇది సంస్థపై విస్తృత ప్రభావం చూపుతుంది. గతంలో 2023లో మైక్రోసాఫ్ట్ 10,000 మంది ఉద్యోగులను తీసివేసింది. కంపెనీ చరిత్రలో అది అతిపెద్ద ఉద్యోగుల తొలగింపు కాగా, తాజాగా తీసుకుంటున్న నిర్ణయం మైక్రోసాఫ్ట్ చరిత్రలో 2వ అతి పెద్ద లేఆఫ్స్ అని చెప్పవచ్చు. కంపెనీ నుంచి తొలగింపునకు గురైన ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ సంస్థ రెండు ఛాయిస్‌లు ఇస్తుంది. ఫస్ట్ ఛాయిస్: ఉద్యోగుల సేవలు నిలిపివేసిన తర్వాత 60 రోజులపాటు జీతం ఇవ్వడం. ఆ ఉద్యోగులు బహుమతులు, బోనస్‌లు పొందడానికి అర్హులు. ఒక ప్రకటనలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధి సీఎన్‌బీసీతో మాట్లాడుతూ.. డైనమిక్ మార్కెట్‌లో సంస్థ విజయానికి అవసరమైన నిర్మాణాత్మక మార్పులను ఎప్పటికప్పుడూ మార్పులు చేస్తుంటామని తెలిపారు. పనితీరు ఆధారంగా తొలగించనున్న ఉద్యోగులకు మెరుగు పడేందుకు సంస్థ కొంత సమయం ఇవ్వనుంది. లేదా వారు 16 వారాల వేతనంతో గ్లోబల్ వాలంటరీ సెపరేషన్ అగ్రిమెంట్ సెలక్ట్ చేసుకోవచ్చు. గత సంవత్సరం జూన్ నాటికి మైక్రోసాఫ్ట్‌లో మొత్తం 2,28,000 మంది ఉద్యోగులు ఉండగా, వారిలో వాషింగ్టన్‌లో 1985 మంది

మిగతా 2వ పేజీలో..

## పన్నెండేళ్లకో పవిత్ర స్నానం!

### నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

- 12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు
- పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్
- సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం
- హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు



కాళేశ్వరం- నీలగిరివార్త :

జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం

మిగతా 2వ పేజీలో..

## అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నాం!

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఎర్రుపాలెంలో మీడియాతో భట్టి
- నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 18న అచ్చంపేటలో సీఎంతో ప్రారంభం
- నిరుద్యోగులకే యువ వికాసం పథకం



ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త:

రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో ఆదాయం లేకపోయినా అప్పులకు మాత్రం క్రమం తప్పకుండా వడ్డీలు చెల్లిస్తూనే ఉన్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గం ఎర్రుపాలెంలో మీడియాతో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని మభ్య పెట్టిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పేడితే రూ. 7లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయిందని ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టినా రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. 90లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు. నిరుద్యోగులకు

మిగతా 2వ పేజీలో..

## టర్కీ, చైనాలకు భారత్ షాక్!

- టర్కీ మార్బుల్స్ దిగుమతులపై నిషేధం
- చైనా ప్రభుత్వ అధికార మీడియా ఖాతాలపై వేటు
- భారత్ సర్కారు కీలక నిర్ణయం



న్యూఢిల్లీ :

భారత సాయుధ బలగాలపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నాయన్న కారణంతో భారత ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. చైనా ప్రభుత్వ అధికార మీడియా సంస్థలైన గ్లోబల్ టైమ్స్ మరియు జిన్హువా కు చెందిన ఎక్స్ ఖాతాలను నిషేధించింది. ఈ సందర్భంగా, చైనాలోని భారత రాయబార కార్యాలయం ఇటీవల వాటిని తప్పుడు వార్తల ప్రచారం చేయొద్దని హెచ్చరించినా, అవి తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని కొనసాగించడంతో ఈ చర్య తీసుకుంది. పాకిస్థాన్ అనుకూల ఖాతాలు మరియు కొన్ని అంతర్జాతీయ మీడియా వేదికలు భారత రాఫెల్ యుద్ధ విమానం కూల్చివేశారన్న తప్పుడు వార్తను వైరల్ చేయగా, పీఐబీ ఫ్యాక్ట్ చెక్ బృందం దానిని తప్పుడు సమాచారం అని ఖండించింది. పాకిస్తాన్ ప్రచారం చేసిన ఫోటో 2021లో పంజాబ్ లోని మోగా జిల్లాలో కూలిన మిగ్-21కు సంబంధించినదని అధికారికంగా స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాల పేర్ల మార్పుపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందన ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు చైనా నకిలీ పేర్లు పెట్టడాన్ని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. "అరుణాచల్ ప్రదేశ్ భారతదేశానికి విడదీయరాని భాగం" అని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ు "చైనా ఎన్నిసార్లు పేర్లు పెట్టినా వాస్తవం మారదు" అని పేర్కొన్నారు.

### టర్కీ మార్బుల్స్ దిగుమతి నిలిపివేత

భారత-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో, పాకిస్థాన్‌కు మద్దతుగా నిలుస్తున్న టర్కీకి వాణిజ్యపరంగా గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పుణేలోని వ్యాపార వర్గాలు టర్కీ నుంచి యాపిల్స్ దిగుమతులను నిలిపివేయగా... అదే కోవలో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ మార్బుల్ వ్యాపారులు టర్కీ నుంచి మార్బుల్ దిగుమతులను పూర్తిగా నిలిపివేయాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ చర్య ద్వారా భారత ప్రభుత్వానికి తమ సంఘీభావాన్ని ప్రకటించడంతో పాటు, దేశీయ మార్బుల్ పరిశ్రమకు ఊతమివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆసియాలోనే అతిపెద్ద మార్బుల్ ఎగుమతి కేంద్రంగా పేరుగాంచిన ఉదయ్‌పూర్‌లో, మార్బుల్ ప్రాసెసర్స్ కమిటీ ఈ మేరకు కీలక తీర్మానం చేసింది. కమిటీ అధ్యక్షుడు కపిల్ సురానా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, "పాకిస్థాన్‌కు టర్కీ అందిస్తున్న మద్దతును

మిగతా 2వ పేజీలో..



## పిల్లల చేతికే చిల్లర ఖర్చులు!

- విద్యార్థులకే అందించనున్న ప్రభుత్వం
- బ్యాంక్ ఖాతాల్లో కాస్మోటిక్ ఛార్జీలు జమ
- తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం

హైదరాబాద్- నీలగిరివార్త :

తెలంగాణలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె రామకృష్ణారావు ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి దేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ( చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా డెబిట్ కార్డు

మిగతా 2వ పేజీలో..

## జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట


- భూకబ్జా కేసులో సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్
- దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని షరతులు



న్యూఢిల్లీ :

ఆర్మూర్ మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డికి సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. మొయినాబాద్ ప్రాంతంలో ప్రైవేటు భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ వ్యవహారంలో దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. గతంలో ఇదే భూ వివాదానికి సంబంధించి జీవన్ రెడ్డి దాఖలు చేసుకున్న పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దర్యాప్తు ప్రక్రియకు సంపూర్ణంగా సహకరించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జీవన్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా, జీవన్ రెడ్డి తరఫున వాదనలు వినిపించిన

మిగతా 2వ పేజీలో..




## స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'

- సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ అభివృద్ధి
- ఒడిశాలో విజయవంతంగా పరీక్షలు నిర్వహణ

2లో..

## ఈ సంవత్సరం కుంభవృష్టి!!

- జోరందుకున్న నైరుతీ రుతుపవనాలు!
- మే 27న కేరళను తాకే అవకాశం
- మే 31లోగా రాష్ట్రంలో విస్తరించే అవకాశం



న్యూఢిల్లీ- నీలగిరివార్త :

నైరుతీ రుతుపవనాలు మే 13న దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. ఇంత త్వరగా రావడం గత ఏడు సంవత్సరాల్లో ఇదే తొలిసారి. ఈ కారణంగా.. ఆల్రెడీ అండమాన్ సముద్రం దగ్గర మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ గాలులు ఇప్పుడు కేరళవైపు తమ ప్రయాణం సాగిస్తాయి. ఇవి మే 27 నాటికి కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా. ఐతే.. ఇప్పటికే కేరళతోపాటూ.. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతీ ఆగమన సమయంలో ఇలా వర్షాలు కురుస్తుండటం కలిసొచ్చే అంశం. వాతావరణంలో వచ్చిన మార్పులు.. ఈ సంవత్సరం అతి భారీ, కుండపోత వర్షాలు కురిపించేందుకు అనుకూలంగా ఉన్నాయి. పైగా నాలుగు రోజులు ముందే వస్తున్నాయి కాబట్టి.. ఈ సంవత్సరం సాధారణంగా

మిగతా 2వ పేజీలో..

# త్వరలో రేవంత్ రెడ్డి దిగుడు.. కేసీఆర్ ఎక్కుడు ఖాయం

**బీజేపీ మాజీ ఎమ్మెల్సీ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ భవిష్యవాణి**



**ప్రత్యేకప్రతినిధి, నీలగిరివార్త :** తెలంగాణలో సీఎం మార్పు జరుగబోతున్నట్లు బీజేపీ కీలక నేత, మాజీ ఎమ్మెల్సీ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూన్ 2 తర్వాత గానీ, డిసెంబర్ 9 తర్వాత గానీ కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం కావడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి స్థానంలో కేసీఆర్ సీఎం అవుతారంటూ చెప్పుకొచ్చారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, గతంలో కవితకు సాయం చేసిన న్యాయవాదిని చట్టసభకు పంపించడా నికి బీఆర్ఎస్ ఎలా సహాయం చేసిందో? అందరికీ తెలుసన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారా ఎంపిక జరగడం లేదన్నారు. దీంతో గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ కు చెందిన వారికే సంక్షేమ ఫలాలు జరుగుతున్నాయన్నారు. రాజకీయ నేపథ్యం లేని వారికి పథకాలు దక్కడం లేదన్నారు. కమ్యూనిస్టుల తీరు మారడం లేదు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందన్నారు. అనుకున్న లక్ష్యాన్ని అతి తక్కువ సమయంలో భారత్ సాధించిందన్నారు. ప్రపంచదేశాల్లో పాకిస్తాన్ ను ఏకాకిని చేసిన ఘనత ప్రధాని మోదీకి దక్కిందన్నారు. ఉగ్రవాదులపై కమ్యూనిస్టుల తీరు మారలేదని ఫైర్ అయ్యారు. వారి కౌన్సిల్ సమావేశాల్లో ఎప్పుడూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. తాము ఎదగాలని కాకుండా.. బీజేపీని ఓడించాలని వారు ప్రయత్నిస్తారని ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా దారుణంగా ఓటమి పాలవుతున్నా వారి బుద్ధి మారడం లేదన్నారు.

# 10కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త

**వచ్చే నెలలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయినప్పటికీ జూన్ మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# మసూద్ అజార్‌కు పాక్ రూ. 14 కోట్లు!

**న్యూఢిల్లీ :** భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను టార్గెట్ చేసి విరుచుకుపడింది. ఈ వైమానిక దాడుల్లో అనేక మంది టెర్రరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో జైషే మహమ్మద్ అధినేత మసూద్ అజార్ ఫ్యామిలీకి చెందిన 14 మంది మృతి చెందడం గమనార్హం. ఈ ఘటనపై పాకిస్తాన్ ప్రభుత్వం స్పందిస్తూ, మరణించిన వారి కుటుంబాలకు రూ. కోటి చొప్పున నష్టపరిహారం అందజేస్తామని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారికంగా ప్రకటన చేశారు. ఈ ప్రకారం, మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం వచ్చే అవకాశముంది. వైమానిక దాడుల్లో తన సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతని భార్య, మరదలు, మరో ఐదుగురు చిన్నారులు మృతిచెందినట్లు మసూద్ అజార్ ఓ ప్రకటనలో వెల్లడించిన సంగతి తెలిసిందే. మసూద్ అజార్ ఫ్యామిలీలో ప్రస్తుతం అతనొక్కడే బ్రతికి ఉన్నట్లు భావిస్తున్నారు. దీంతో ప్రాణాలు కోల్పోయిన ఆ 14 మందికి అతనే వారసుడు కాబట్టి, పాకిస్థాన్ ప్రభుత్వం ఇచ్చే రూ. 14 కోట్లు అతనికే దక్కుతాయని అంచనా వేస్తున్నారు.

# అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నాం!

మొదటి పేజీ తరువాయి

ఉపాధి కల్పించడం లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జూన్ 2న లబ్ధిదారులకు ఆర్థిక సాయానికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో సిబిల్ స్కోర్ పేరుతో అసత్య ప్రచారం జరుగుతోందని భట్టి మండిపడ్డారు ఫేక్ ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని యువతకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు ఇదిరమ్మ ఇండ్లునిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.22,500 కోట్లు ఖర్చు చేస్తుందని భట్టి తెలిపారు. ఇళ్లు లేని వాళ్లు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఇక వ్యవసాయం, ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం ఏటా రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తోందని పేర్కొన్నారు. ఈనెల 18న నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో సీఎం రేవంత్ రెడ్డి పథకాన్ని ప్రారంభించబోతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# ఈ సంవత్సరం కుంభవృష్టి!!


మొదటి పేజీ తరువాయి

కంటే కొంత ఎక్కువగా.. 104 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది అని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మామూలుగా జూన్ 1న కేరళను తాకే నైరుతీ రుతుపవనాలు.. ఈసారి 27నే తాకేలా ఉండటం వల్ల.. దక్షిణాది రాష్ట్రాల్లోకి కూడా త్వరగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.అంచనాలకు తగినట్లే మే 27న కేరళను తాకితే.. 28, 29 తేదీల్లో కర్ణాటకలో విస్తరించే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత 30, 31 తేదీల్లో తమిళనాడు, ఏపీలోని రాయలసీమ లోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. క్రమంగా అవి ఏపీ, తెలంగాణ అంతటా విస్తరించగలవు. ఐతే.. ఇక్కడే ఒక సమస్య ఉంది. ప్రతీ సంవత్సరం నైరుతీ గాలులు ఏపీ, తెలంగాణకు త్వరగా రావట్లేదు. మన రాష్ట్రాలకు వచ్చేసరికి నెమ్మది అయిపోతున్నాయి. ఇందుకు కారణం.. బంగాళాఖాతం నుంచి వ్యతిరేక దిశలో వచ్చే గాలులే. అందువల్ల జూన్ 2వ వారంలో ఏపీ, తెలంగాణలోకి నైరుతీ రుతుపవనాలు వచ్చే అవకాశాలు ఉంటాయనుకోవచ్చు.మామూలుగా మనం వర్షాల కోసం నైరుతీ గాలులపై ఆధారపడతాం. ఈసారి ఆ అవసరం ఎక్కువగా రావట్లేదు. నైరుతీ రాకముందే.. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు రెండు రాష్ట్రాల్లో తరచూ కురుస్తూనే ఉన్నాయి. పగలంతా వేడి ఉంటూ, రాత్రిళ్లు వానలు పడుతున్నాయి. మరో అదృష్టమేంటంటే.. బంగాళాఖాతంలో భారీగా మేఘాలు ఉన్నాయి. వాటికి తోడు.. ఆగ్నేయ ఆసియా మొత్తం మేఘాలు ఉన్నాయి. అలాగే.. భూమధ్య రేఖ దగ్గర కూడా చాలా మేఘాలు పోగై ఉన్నాయి. ఇవన్నీ అతి భారీ వర్షాలు కురిపించే అవకాశాలు ఉన్నాయి.అంటార్కిటికా నుంచి వస్తున్న సుడి గాలులు.. ఓ వారంలో.. భూ మధ్య రేఖను తాకే అవకాశాలు ఉన్నాయి. ఈ గాలులు కూడా తోడైతే.. ఇక కుండపోత వర్షాలకు అనుకూల వాతావరణం తయారైనట్లే. అందువల్ల ఈసారి వర్షాకాలంతో జాగ్రత్తగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటి నుంచి ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టుకోవాలి. గతేడాది విజయవాడలో కొంత భాగం మునిగిపోవడం చూశాం. ఈసారి అలా జరగకుండా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలు అప్రమత్తం అవ్వాల్సిన పరిస్థితి ఉంది.ఈసారి నైరుతీ రుతుపవనాలు.. రైతులకు బాగా మేలు చేస్తాయి. ఖరీఫ్ సీజన్ పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడతాయి కాబట్టి.. రైతులకు మేలు చేస్తుంది. ఐతే.. ఒక సమస్య కూడా ఉంది. భూమధ్య రేఖ దగ్గర ఉన్న మేఘాలను బట్టీ చూస్తే.. కుండపోత వర్షాలు కురిసేలా ఉన్నాయి. అలా కురిస్తే, రైతులకు ఇబ్బందులు తప్పవు. పంటలు నీట మునిగే ప్రమాదం ఉంటుంది. దీనిపై అధికారులు ఫోకస్ పెట్టాల్సిన అవసరం కనిపిస్తోంది. ఐఎండీ అంచనాల ప్రకారం.. ఈ సంవత్సరం నైరుతీ రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోకి జూన్ మొదటి వారంలో ప్రవేశించే అవకాశం ఉంది. అమరావతి శాస్త్రవేత్త ఎస్.కరుణ సాగర్ ప్రకారం, ఉత్తర కోస్తాంధ్రలో అధిక వర్షపాతం నమోదవుతుంది. గత సంవత్సరం రాష్ట్రంలో 21 శాతం అధిక వర్షపాతం నమోదైంది, ఈ సంవత్సరం కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని అంచనా. ఐతే.. గతేడాది వర్షాకాలం ప్రారంభంలో కొద్దిగా వర్షాలు కురిసి.. తిరిగి వర్షాకాలం చివర్లో భారీగా కురిశాయి. ఈసారి ప్రారంభం నుంచే భారీగా కురిసే అవకాశాలు ఉంటాయి. తెలంగాణలో జూన్ 12 నాటికి నైరుతీ రుతుపవనాలు చేరుకునే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం రాష్ట్రంలో సాధారణం కంటే అధిక వర్షం కురిసే అవకాశం ఉందనీ, రైతులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపింది. ఐతే.. ఇప్పటికే తెలంగాణలో వాతావరణం వర్షాలకు అనుకూలంగా ఉంది. అందువల్ల అనుకున్నట్లే నైరుతీ అదే జోరు కొనసాగిస్తే, తెలంగాణలో కూడా కుండపోత వర్షాలు కురిసే ప్రమాదం ఉంటుంది. అంటే ఈ వర్షాలు కొందరికి కలిసొస్తాయి, కొందరికి కష్టాలు తెస్తాయి అనుకోవచ్చు. పైగా మధ్యప్రదేశ్‌లో అధిక వర్షాలు కురుస్తాయని అంచనా. ఆ నీరు తెలంగాణకు వస్తే, తెలంగాణలో వరదలు వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి.

# స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'

- సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ అభివృద్ధి
- ఒడిశాలో విజయవంతమైన పరీక్షలు

**న్యూఢిల్లీ :** దేశ రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. శత్రు డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'భార్గవాస్త్ర' కౌంటర్ డ్రోన్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించారు. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎస్‌డీఏఎల్) ఈ అత్యాధునిక వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇటీవలి కాలంలో పెరుగుతున్న డ్రోన్ల ముప్పును ఎదుర్కోవడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది.ఒడిశాలోని గోపాల్‌పుర్ వద్ద గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ పరీక్షలు జరిగినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు తెలిపారు. మొత్తం మూడు దశల్లో ట్రయల్స్ నిర్వహించగా, అన్నింటిలోనూ 'భార్గవాస్త్ర' తన లక్ష్యాలను కచ్చితంగా ఛేదించినట్లు వెల్లడించారు. మొదటి రెండు పరీక్షల్లో ఒక్కో మైక్రో రాకెట్‌ను ప్రయోగించగా, మూడో విడతలో రెండు రాకెట్లను కేవలం రెండు సెకన్ల వ్యవధిలో ప్రయోగించి, డ్రోన్ల సమూహాన్ని విజయవంతంగా నిర్వీర్యం చేశారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, డ్రోన్ల ద్వారా ఎదురవుతున్న భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థను రూపొందించారు. 'భార్గవాస్త్ర' వ్యవస్థ శత్రు డ్రోన్లను సుమారు 2.5 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి, మైక్రో రాకెట్ల సాయంతో వాటిని కూల్చివేయగలదు. దీనిలోని శక్తివంతమైన రాడార్ వ్యవస్థ 6 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలోని గగనతల ముప్పులను పసిగట్టగలదు.ఈ వ్యవస్థలో రెండు అంచెల రక్షణ ఉంటుంది. మొదటి అంచెలో అన్‌గైడెడ్ మైక్రో రాకెట్లు ఉంటాయి. ఇవి 20 మీటర్ల పరిధిలోని డ్రోన్ల గుంపును నాశనం చేస్తాయి. రెండో అంచెలో ఉండే గైడెడ్ మైక్రో క్షిపణులు నిర్దేశిత లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదిస్తాయి. తక్కువ ఖర్చుతో, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 'భార్గవాస్త్ర' సముద్ర మట్టానికి 5000 మీటర్ల ఎత్తులోని పర్వత ప్రాంతాలు, కొండల ప్రదేశాల్లో కూడా సమర్థవంతంగా పనిచేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఆత్మనిర్భర్ కార్యక్రమంలో దీన్ని కీలక పరిణామంగా భావిస్తున్నారు.



# భారత న్యాయపీఠాధిపతిగా జస్టిస్ గవాయ్

మొదటి పేజీ తరువాయి

అడిషనల్‌జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పుర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మా సనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బి ట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావర ణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టం లోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారా లను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషే ధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్ వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో



సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాస నం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలే యర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లా డుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబ డిన తరగతుల(ఓబీసీలు)మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ),షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమిలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందిం చాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నం గా ఉండవచ్చు' అని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవా య్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీం కోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది.ఉత్తరప్రదేశ్, మధ్యప్రదే శ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు. కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశించింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్‌న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయమూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రశాంత్ భూషణ్ పోస్టు కోర్టు ధిక్కారమని బెంచ్ తేల్చింది.

# బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత

మొదటి పేజీ తరువాయి

అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే చెట్టు కన్పించడంతో.. అక్కడ విశ్రాంతి తీసుకున్నాడు. అది పాక్ భూభాగంలో ఉన్న విషయం గుర్తించలేకపోయాడు. దీంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ ను కస్టడీలోకి తీసుకున్నాయి.ఈ క్రమంలో జవాన్ విడుదల కోసం.. రెండు దేశాల మధ్య భద్రత దళాలు చర్చలు జరిపాయి. ఈ క్రమంలో ప్రెగ్నెంట్ అయిన జవాన్ భార్య..కేంద్రాన్ని తన భర్తను విడిపించాలని అభ్యర్థించింది. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీ పలు పర్యాయాలు పాక్ తో సంప్రదింపులు జరిపింది. ఈ నేపథ్యంలో దిగొచ్చిన పాక్.. పూర్ణమ్ ను విడుదల చేసింది. ప్రస్తుతం పూర్ణమ్ షాను అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. ప్రస్తుతం మనదేశ జవాన్ కు ఇండియన్ ఆర్మీ వెంటనే సీక్రెట్ ప్రదేశంలో తీసుకెళ్లి పలు మెడికల్ టెస్టులు చేయిస్తుందని తెలుస్తోంది.గతంలో భారత వైమానిక దళం వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ భారత్ బార్డర్ దాటి పాక్ భూభాగంలోకి విమానం లాండ్ చేశాడు. దీంతో పాక్ రేంజర్ లు..అభినందన్ వర్ధమాన్ ను అదుపులోకి తీసుకున్నారు. అప్పుడు కూడా ఇండియా.. దాయాదితో చర్చలు జరిపింది. 10 రోజుల తర్వాత వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ ను పాక్ విడుదల చేసింది. ఆయనకు నిర్వహించిన టెస్టులే ఇప్పుడు బీఎస్ఎఫ్ జవాన్ కు కూడా నిర్వహిస్తారు. ముఖ్యంగా బీఎస్ఎఫ్ జవాన్ శరీరంలో ఏదైన బగ్ లేదా మరేదైన గూఢాచార్య పరికరాలు, చిప్ లు అతని శరీరంలో అమర్చారా..? అన్నదానిపై ఇండియన్ ఆర్మీ మెడికల్ అధికారులు నిర్వహిస్తారు. కొన్నిరోజుల పాటు.. బీఎస్ఎఫ్ జవాన్ ను సీక్రెట్ గా అబ్జర్వేషన్ లో ఉంచి, అతని కదలికల్ని ప్రత్యేకంగా అబ్జర్వ్ చేస్తారు. అప్పటి వరకు ఆయనను ఇతరులతో మాట్లాడటానికి కూడా అధికారులు అనుమతించరు.ముఖ్యంగా పాక్ అదుపులోకి తీసుకున్న తర్వాత జరిగిన పరిణామాలు.. మొదలైన విషయాలపై ఇండియన్ ఆర్మీ అధికారులు జవాన్ తో లోతుగా విచారించనున్నారు. ఆయన చెప్పే విషయాలు, బాడీ మూవ్ మెంట్ అన్నింటిని కూడా సిబ్బంది పరిగణలోకి తీసుకుంటారు. కొన్ని సీక్రెట్ టెస్టుల్ని నిర్వహించి.. అతని శరీరం అంతా స్కాన్ చేసి.. ఆ తర్వాత మాత్రమే మరల అతనిని విధుల్లోకి తీసుకుంటారని తెలుస్తోంది. మరోవైపు ఇండియా,పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుంది. అయిన కూడా ఈ వివాదం మాత్రం ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా ఉందని చెప్పుకొవచ్చు. ఇప్పటికే భారత్ ప్రధాని మోదీ.. ఇక మీద పాక్ నుంచి ఏచిన్న దాడి జరిగిన పాక్ పైయుద్ధం ప్రకటించి నామరూపాల్లేకుండా చేస్తామన్నారు. పాక్ తమను పదే పదే అణుదాడులతో భయపెట్టాలని చూస్తుందన్నారు.తమ వద్ద ఉన్న అణుబాంబులు దీపావళి కోసం దాచుకోలేదని మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిధి దాటితో పరిస్థితులు ఘోరంగా ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే ప్రధాని మోదీ.. త్రివిధ దళాలకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇండియా, పాక్ ల మధ్య సీజ్ ఫైర్ వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. పాక్ దేశానికి చెందిన ఒక రెంజర్.. బార్డర్ దాటి మన దేశం భూభాగంలోకి ప్రవేశించాడు. ముహమ్మద్ అల్లాహ్ మన భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించాడు.వెంటనే అతడ్ని ఇండియన్ ఆర్మీ అరెస్ట్ చేసింది. మరొవైపు గతంలో మన దేశానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా.. పాక్ భూభాగంలోకి అనుకొకుండా వెళ్లాడు. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ క్రమంలో మనం పాక్ రెంజర్ ను, పాక్ మన బీఎస్ఎఫ్ జవాన్ ను వదిలిపెట్టాయి.ముఖ్యంగా దౌత్యంతో ఈ సమస్య పరిష్కారం అయ్యింది. ఈ మేరకు పాక్ ఆర్మీ అధికారులు ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ఈ మార్పిడి దౌత్య సంబంధాలలో సానుకూల మార్పును సూచిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# టర్కీ, చైనాలకు భారత్ షాక్!

మొదటి పేజీ తరువాయి

నిరసిస్తూ, మా కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా టర్కీతో వ్యాపార సంబంధాలను తెంచుకోవాలని నిర్ణయించారు" అని తెలిపారు. భారతదేశానికి దిగుమతి అయ్యే మొత్తం మార్బుల్‌లో దాదాపు 70 శాతం టర్కీ నుంచే వస్తుందని ఆయన గుర్తుచేశారు.ఈ నిర్ణయం కేవలం ఉదయ్‌పూర్‌కే పరిమితం కాకూడదని సురానా ఆకాంక్షించారు. "దేశంలోని అన్ని మార్బుల్ సంఘాలు టర్కీతో వాణిజ్యాన్ని నిలిపివేస్తే, అది ప్రపంచానికి ఒక బలమైన సందేశాన్ని పంపుతుంది. భారత ప్రభుత్వం ఒంటరి కాదని, దేశంలోని పరిశ్రమలు మరియు యావత్ భారతీయులు ప్రభుత్వానికి అండగా నిలుస్తారని స్పష్టమవుతుంది," అని ఆయన అభిప్రాయపడ్డారు.టర్కీతో వాణిజ్యం నిలిచిపోవడం వల్ల భారతీయ మార్బుల్‌కు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని, తద్వారా దేశీయ పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని కపిల్ సురానా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ 'బాయ్‌కాట్ టర్కీ' పిలుపు ఇతర రంగాలకు కూడా విస్తరించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చర్య టర్కీ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపడంతో పాటు, అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌కు మద్దతిచ్చే దేశాలకు ఒక హెచ్చరికగా నిలుస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం టర్కీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ను కలిసి మద్దతుగా నిలిచారు. అంతేకాదు, ఓ సైనిక రవాణా విమానం నిండా డ్రోన్లను పాక్ కు అందించినట్టు కథనాలు వచ్చాయి. భారత్ కూల్చిన డ్రోన్లలో టర్కీ తయారీ అసిస్ గార్డ్ సోంగర్ డ్రోన్ల శకలాలు కనిపించడం పాక్ కు టర్కీ సైనిక సాయం నిజమేనని నిర్ధారిస్తోంది. ఈ పరిణామం టర్కీ పట్ల భారత్ లో తీవ్ర వ్యతిరేకతను రాజేస్తోంది.

# జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి

న్యాయవాది, ఇదే కేసుకు సంబంధించి ఆయన కుటుంబ సభ్యులకు ఇప్పటికే బెయిల్ లభించిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం, జీవన్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని, విచారణ ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు కల్పించరాదని స్పష్టం చేసింది. ఒకవేళ దర్యాప్తునకు సహకరించని పక్షంలో, సంబంధిత విచారణాధికారులు చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు సుప్రీంకోర్టు వెసులుబాటు కల్పించింది.

# 6వేల మంది ఐటీ ఉద్యోగులు ఇంటిబాట!

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. అందుకే సంస్థ తన మొత్తం ఉద్యోగులలో 3 శాతం మందిని తొలగించాలని నిర్ణయంతీసుకున్నట్లు సమాచారం. ఖర్చుల నియంత్రణతోపాటు కృత్రిమ మేధస్సులో భారీ పెట్టుబడిని పెట్టాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. ఖర్చుల తగ్గింపు, కొత్త టెక్నాలజీ కోసం పెట్టుబడులు మళ్లించాలన్న నిర్ణయాలతో మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగుల తొలగింపుపై నిర్ణయం తీసుకుంది. మైక్రోసాఫ్ట్ అన్ని నిర్వహణ నియంత్రణలను మరింత పెంచి, వ్యవస్థీకృత వర్క్ విధానం పాటించడంతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై ఫోకస్ చేస్తోంది. ఏఐపై భారీగా పెట్టుబడులతో కొత్త టెక్నాలజీ ఆవిష్కృతం చేసే దిశగా మైక్రోసాఫ్ట్ అడుగులు వేస్తోంది.కానీ మైక్రోసాఫ్ట్ నిర్ణయం కారణంగా కంపెనీ ఉద్యోగుల్లో 3శాతం మంది ఉపాధి కోల్పోయి తీవ్ర సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలుస్తోంది.

# పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటం

మొదటి పేజీ తరువాయి

అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# పిల్లల చేతికే చిల్లర ఖర్చులు!

మొదటి పేజీ తరువాయి

తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని సిఎస్ పేర్కొన్నారు. విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పేట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సరుకుల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఆ మేరకు అధికారులు తగు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ రామకృష్ణారావు సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ డెవలప్‌మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి ఎ వర్షిణి, సెర్ఫ్ సీఈఓ దివ్య, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ ఈ శ్రీధర్ పాల్గొన్నారు.

# పన్నెండేళ్లకో పవిత్ర స్నానం!

మొదటి పేజీ తరువాయి

వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హోమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## నా 35 సంవత్సరాల జీవితంలో ఇందిరమ్మ ఇల్లు ఈ స్థాయిలో మంజూరు చేసిన నాయకుడు

### ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ మాత్రమే



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్మ సాయిబాబా మాట్లాడుతూ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు నిన్న ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించడం అనేది చరిత్రలో నిలిచిపోయే అంశమని కురుమ సాయిబాబా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కురుమ సాయిబాబా మాట్లాడుతూ తన వ్యక్తిగత జీవితంలో 35 సంవత్సరాలలో ప్రజల శ్రేయస్సు కోరే గొప్ప నాయకుడు మదనన్న అని ఇలాంటి నాయకుడిని చూడలేదని సాయిబాబా తెలియజేస్తూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా వాళ్ళ స్వార్థం చూసుకున్నారు తప్పితే ప్రజలకు చేసింది ఏమీ లేదని. కానీ మదన్ అన్న అనుక్షణం నిరంతరం ప్రజల కోసమే తపిస్తున్న నాయకుడని చెప్పారు. ప్రజా సేసుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని. ఎల్లవేళలా ప్రజా శ్రేయస్సు కోసమే పని చేస్తామని మదన అనుక్షణం ప్రజల కోసమే ఆలోచిస్తాడని అలాంటి గొప్ప నాయకుడు దొరకడం మన అదృష్టమని సాయిబాబా తెలియజేయడం జరిగింది. ఈ మధ్యనే అసెంబ్లీలో ఎల్లారెడ్డి సమస్యలపై గల వ్యక్తి కాలేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా లక్ష ఎకరాలకు నీరు అందించాలని ఉద్దేశంతో ఎల్లారెడ్డి ప్రాంతానికి 22 కోట్లు మంజూరయ్యేలా చేసిన నాయకుడు మదన్మోహన్ అని ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసమే పనిచేస్తుందని కుర్మ సాయిబాబా తెలియజేయడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం పోతులగడ్డ తండా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కురుమ సాయిబాబా వారు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , చూడ సంజీవులు, శివనగర్ రవి, భాగేష్, మరియు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంకేపల్లిలో సీపీఐ పార్టీ జెండా ఆవిష్కరణ

### సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి.రాములు






నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ గ్రామం సంకేపల్లిలో సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి.రాములు మాట్లాడుతూ గతంలో సీపీఐ పార్టీ ఎమ్మెల్యే రాజేశ్వర్రావు ఎన్నో ఎకరాల భూమిని పేద ప్రజలకు ఇచ్చారని పేదల కోసం పరితపించిన పార్టీ సీపీఐ పార్టీ దని 100 సంవత్సరాల సుదీర్ఘమైన కమ్యూనిస్టు పోరాటాల్లో బడుగు బలహీన వర్గాలు పేదప్రజాల కోసం పోరాటాలే ఊపిరిగా ఉద్యమ లను చేసిందని అందుకే రాబోయే గ్రామ వార్డు మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైన ఉందని అన్నారు ఈ సమావేశంలో సీపీఐ పార్టీ శాఖ కార్యదర్శి పండుగ పోచమల్లు పండుగ అంజయ్య పండుగ చంద్రయ్య జింక రాములు బుర్ర మహేందర్ పోచంపల్లి దేవయ్య జింక.కొండయ్య వేములవాడ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి తేళ్ల దేవరాజు కోరేపు.శ్రీను గాజుల.మల్లయ్య తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## నమిలిగుండుపల్లి బాలరాజుపల్లిలో బీరప్ప జాతరకు హాజరైన చల్మెడ

### వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ మండలం బాలరాజుపల్లి గ్రామంలో జరుగుతున్న బీరప్ప జాతర ఉత్సవాలకు అలాగే నమిలిగుండుపల్లి గ్రామంలో జరుగుతున్న బీరప్ప జాతరకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి లు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు వారి వెంట మండల అధ్యక్షుడు గోస్కుల రవి నాయకులు ఏస తిరుపతి గడ్డం హన్మండ్లు బండ శ్రీనివాస్ నాగుల అనిల్ కుమార్ గాజర్ల మహేష్ కొత్త దేవయ్య ముత్త మల్లేశం పరుశరాములు మాసయ్య సత్తిరెడ్డి గుడిసె దేవరాజ్ నమిలిగుండుపల్లి యాదవ సంఘం అధ్యక్షులు అల్లంపట్ల కనకయ్య యాదవ కులస్తులు బోడపట్ల మల్లేశం గుంటి అయిలయ్య పిల్లి రవి బోడపట్ల వెంకటి నాయకులు వంశీరెడ్డి నితిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాతెల్లి గ్రామానికి చెందిన దొంగతనాలు - నిందితురాలు అరెస్ట్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

యెల్లారెడ్డి పోలీసు స్టేషన్ పరిధిలోని క్రైం నెంబర్లు 66/2025, 97/2025, 98/2025 యందు దొంగతనాలకు సంబంధించి ప్రధాన నిందితురాలైన సాతల్లి గ్రామానికి చెందిన నీరడి మంజుల (వయస్సు 45 సంవత్సరాలు, భర్త పేరు సాయిలు, కులం ముదిరాజ్) ను ఈరోజు యెల్లారెడ్డి పట్టణంలోని డైలీ మార్కెట్ సమీపంలో నగలు అమ్మేందుకు వచ్చిన సమయంలో పట్టుకోవడం జరిగింది.

నమ్మదగిన సమాచారం మేరకు ఆమెను పట్టుకొని పంచుల సమక్షంలో విచారణ చేయగా, సాతల్లి గ్రామంలో తాను ఈ క్రింద పేర్కొన్న మూడు దొంగతనాలను చేసినట్లు ఒప్పుకుంది:

1. క్రైం నెం. 66/2025 – తేదీ 03-04-2025:
ఫిర్యాదుదారు పసుపుల అనిత దేవుని మొక్కుకు యాదగిరిగుట్ట వెళ్లిన సమయంలో ఆమె ఇంట్లో ఉన్న బంగారు కమ్మలు మరియు ముక్కుపుడక చోరీకి గురయ్యాయి.

2. క్రైం నెం. 97/2025 – తేదీ 09-05-2025:
ఫిర్యాదుదారు దుద్దుల దుర్గయ్య ఇంట్లో ఐదు తులాల వెండి కడియం మరియు రూ.10,000 నగదు చోరీకి గురయ్యాయి.

3. క్రైం నెం. 98/2025 – తేదీ 09-05-2025:
ఫిర్యా దుదారు మంగళ కిషన్ ఇంట్లో 20 తులాల వెండి పట్టీలు, ఒక జత బంగారు చెవి కమ్మలు మరియు రూ.13,000 నగదు దొంగతనానికి గురయ్యాయి. ఈ మూడు కేసుల దర్యాప్తులో భాగంగా నిందితురాలినుంచి ఒక జత బంగారు కమ్మలు, 20 తులాల వెండి పట్టీలు, ఐదు తులాల వెండి కడియం, రూ.12,000 నగదు స్వాధీనం చేసుకున్నాము. నిందితురాలిని ఈరోజు అరెస్ట్ చేసి, న్యాయస్థానానికి హాజరుపర్చి రిమాండ్‌కు తరలించబడింది.

## పేదోడి సొంత ఇంటి కలను నెరవేరిన వేళ

### ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి నియోజకవర్గం: గత 20 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గ పేదలు సొంత ఇంటి కల కలగనే మిగిలిపోయింది. గత ప్రభుత్వ పాలకుల అసమర్థ పాలన వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయి.

అందులో భాగంగా ఈరోజు గాంధారి మండలం గుర్జల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు. పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ముందడుగు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రజలకు సొంత ఇంటి ఉండడం ఒక కల. ప్రజలు అందరు తమకు సొంత ఇల్లు ఉండాలని కోరుకుంటారు. సొంత ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ చేసినందుకు చాల సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదోడి సొంత ఇంటి కలను నెరవేరిన వేళ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో మండల యూత్ ప్రెసిడెంట్ సంతోష్ నాయక్





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జనకంపల్లి కుర్దు గ్రామంలో లబ్ధిదారులకు ఇండ్లకు భూమీ పూజ చేసి లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామం జనకంపల్లి కుర్దులోని ఉండడానికి ఇల్లు లేని వాళ్లకు గుర్తించి ఇల్లు మంజూరు అయ్యేటట్టు చేసి వాళ్లకు ఈ రోజు నియామక పత్రాలు ఎంపీడీవో ప్రకాష్ సార్ నియామక పత్రాలు అందించడం జరిగింది . అధికారులు చాలా సంతోషం తెలుపుతూ తగిన న్యాయం చేసిన ప్రభుత్వానికి గౌరవనీయులు శాసనసభ్యులు మదన్ మోహన్ అన్న అవును తరఫున మా గ్రామ పంచాయతీ తరఫున ప్రత్యేక ధన్యవాదములు. కార్యక్రమంలోఎంపీడీవో ప్రకాష్ సర్ గారు గ్రామ పంచాయితీ సెక్రటరి శ్రీనివాస్ హౌసింగ్ ఎఈ సందీప్ మరియు నాయక సాయిలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## పేదలకు అన్నదానంతో పాటు పాదరక్షలు వృద్ధులకు చేతికర్రల పంపిణీ






### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1482 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో బుధవారం రోజున స్థానిక లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం పాదరక్షలు వృద్ధులకు చేతికర్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కీ.శే.గొట్టం మయాంక్ జ్ఞాపకార్థం వీరి కుటుంబ సభ్యులు పెళ్లిరోజు సందర్భంగా మహేశుని రంజిత్ కుమార్ శ్రీలత శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప సంపత్ స్వప్న నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్ చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ నాగుల చంద్రశేఖర్ పాత సంతోష్ పొలాస రాజేందర్ పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ వాసుల సహకారంతో బంద్ విజయవంతం

### నిధులే లేనపుడు అభివృద్ధి ఎలా చేస్తారు..?

### 60 ఏళ్లు అధికారం లో ఉన్నపుడు ఆలయ అభివృద్ధి ఎందుకు చేయలేదు..?

### ఆలయం మూసేస్తే పరివార దేవతమూర్తుల విగ్రహాలను, కోటిలింగాలను తొలగించకూడదని డిమాండ్

### ప్రతాప రామకృష్ణ ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ ప్రజల సహకారంతో బంద్ విజయవంతంగా ముగిసిందని ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర నిధులే లేవని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినప్పుడు ఆలయ అభివృద్ధి ఎలా చేస్తారని ప్రశ్నించారు. రాజన్న ఆలయం మూసివేస్తే పరివార దేవతమూర్తుల విగ్రహాలను, కోటిలింగాలను తొలగించకూడదని డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన ఎలాంటి మ్యాప్ ఇంకా విడుదల చేయకపోవడంతో ఎలా అభివృద్ధి చేస్తారు అనే సందేహం భక్తుల్లో నెలకొంది అన్నారు.వ్యక్తిగత ప్రతిష్ట కోసం పనిచేస్తున్నారు తప్ప రాజన్న పై భక్తితో కాదని విమర్శించారు 60 ఏళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు ఇక్కడ రామతీర్థపు రాజు నిమ్మశెట్టి విజయ్ రాపెల్లి శ్రీధర్ అఖిలపక్ష నాయకులు బిజెపి బిఆర్ఎస్ కార్యకర్తలు మరియు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## రిసెప్షన్‌లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ మండలం కొండాపూర్ గ్రామం వర్ని ఎంపీడీవో వెంకటేశం కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ .

## ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో మల్లాయి పల్లి గ్రామ సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక శ్రద్ధతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 15 లక్షలు మల్లాయి పల్లి గ్రామం కొరకు గ్రామ ప్రజల సౌకర్యార్థం ఈ పనులు చేపట్టడం జరిగిందని, త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా మల్లాయపల్లి గ్రామ అధ్యక్షులు కుర్మ అశోక్, సంజీవ్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, ఎల్లన్న వెంకన్న, యూత్ అధ్యక్షులు దత్తు సీనియర్ నాయకులు గ్రామ సీనియర్ నాయకులు గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొని ఎమ్మెల్యేకుకృతజ్ఞతలు తెలిపారు.

## ఉచితంగా పుస్తె మట్టలు వితరణ





నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-

కామారెడ్డి పట్టణానికి చెందిన వధువు గీతాంజలి కి అయిత లలిత బాలచంద్రం గుప్తా వధువుకు పుస్తె మరియు మట్టెలు వితరణ గావించబడినది అయిత బాలచంద్రగుప్తా గారు మాట్లాడుతూ ఇప్పటివరకు 26 పేద వధువులకు పుస్తె మట్టలు వితరణ చేసినాను ఇంకా ఎవరైనా బీద హిందూ కుటుంబంలో ఎవరైనా వివాహం ఉంటే పుస్తె మట్టలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ బిజెపి అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్ గుప్తా, గోవిందు భాస్కర్ గుప్తా , వాలిపిశెట్టి లక్ష్మీరాజ్యం గుప్తా, విశ్వనాధుల మహేష్ గుప్తా మరియు వధువు, వరుడు, కుటుంబ సభ్యులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న 20 రోజుల రాజన్న హుండీ ఆదాయం

**1కోటి, 65లక్షల, 84వెయిల, 607 రూపాయలు**

**బంగారం: 204 గ్రాముల,500 మిలిగ్రాములు**

**వెండిబీ13కిలోల, 200 గ్రాములు.**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం 20 రోజుల రాజన్న హుండీ ఆదాయం బుధవారం రోజున ఆలయ ఈఓ కె.వినోద్ మరియు కరీంనగర్ సహాయ కమిషనర్ కార్యాలయ అధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయ ఉద్యోగులు శ్రీ రాజ రాజేశ్వర సేవ సమితి మరియు ఆలయ సిబ్బంది వారిచే లెక్కించడం జరిగింది ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డులు భద్రత చర్యలు నిర్వహించారు.

# ఘనంగా బిసి యువజన నాయకుడు కొంటు సుమన్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

ఆర్ కృష్ణయ్య ఎంపీ రాజ్యసభ సభ్యుల ఆధ్వర్యంలో బిసి యువజన నాయకుడు ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు కోంటు సుమన్ జన్మదిన వేడుకలో బీసీ తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు.

విద్యానగర్ బిసి భవన్‌లో ఆర్ కృష్ణయ్య మరియు బేరి రామ చంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సుమన్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం సంతోషదాయకం. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ సుమన్ను జన్మదిన శుభాకాంక్షలు తెల పడం విశేషం. ఆర్ కృష్ణన్న శాలువాతో సత్కరించి ఆశీర్వదిస్తూ పది కాలాలపాటు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సమాజంలో మంచి పేరు తెచ్చుకొని వర్ధిల్లాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కొంటూ ముకుందం సుపుత్రం సుమన్ కొంటూ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకం అందులో రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులైన ఆర్.కృష్ణయ్య ద్వారా ఆశీర్వాదాలు పొందడం గొప్పగా భావిస్తూ ప్రసంగించడం జరిగింది సుమన్ ఆయురారోగ్యాలతో నూరేళ్లు చల్లగా బ్రతకాలని సమాజం కోసం పనిచేయాలని ముఖ్యంగా బీసీలకు నాన్నగారితోపాటు సేవ చేయాలని సామాజిక న్యాయం కోసం పేద ప్రజలకు అందుబాటులో అండగా ఉంటూ తన ధర్మంని నిర్వర్తించాలని సహాయపడాలని బేరి రామచంద్ర యాదవ్ కోరడం జరిగింది బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూతన సందేశంలో సుమన్ యువజన సంఘం అధ్యక్షులు యువతను ప్రోత్సహిస్తూ తన యొక్క ఉనికిని చాటుకుంటూ సమాజ సేవ ముఖ్యంగా పేదలకు సేవ చేయాలని కోరడం జరిగింది సుమన్ ఆయురారోగ్యాలతో సంతోషంగా నూరేళ్లపాటు జీవించాలని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణమోహన్ ఆర్కే సాయన్న తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, సిద్ధార్థ ముదిరాజ్ శ్రీనివాస్ పటేల్ అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్ ఆరు రాష్ట్రాల కాంగ్రెస్ ఇంచార్జ్ అంబర్పేట్ ఆఫీసులో సుమన్ పేరుతో కేక్ కట్ చేయడం జరిగింది హాజరైన బేరీ రామచంద్ర యాదవ్, శ్రీకృష్ణమోహన్, ఆర్కే సాయన్న ముదిరాజ్, సిద్ధార్థ ముదిరాజ్, శీను పటేల్ అందరికీ శాలువాలతో సత్కరించడం జరిగింది సుమన్ కి సన్మానం చేసి కేక్ కట్ చేసి నూరేళ్లపాటు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించడం జరిగింది అంబర్పేట్ శ్రీనన్న ఆశీర్వదించిన తర్వాత సుమన్ సంతోషంగా తన జన్మదినాన్ని పురస్కరించు కొని అందరికీ ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

మాజీ మంత్రివర్యులు కృష్ణ యాదవ్ తన అంబర్పేట్ కార్యాలయంలో శాలువాతో సన్మా నించి జన్మదిన శుభాకాంక్షలు తెల పడం జరిగింది ముఖ్యంగా కృష్ణ యాదవ్ గారు సుమన్ ఉద్దేశించి ఆయురారోగ్యాలతో అమ్మ నాన్నలకు సేవ చేస్తూ పేదలకు సమాజంలో సహాయ పడుతూ మంచి పేరు తెచ్చుకొని జీవించాలని ఆశీర్వదించారు. హైదరాబాదు నుండి కాంటెస్ట్ పార్లమెంట్ సభ్యులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ తన బర్కత్పూర తన ఆఫీసులో సుమన్ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ముఖ్యంగా శ్రీనివాస్ యాదవ్ కొంటూ సుమన్ను ఆశీర్వదిస్తూ నూరేళ్ల పాటు ఆయురారోగ్యాలతో చల్లగా బ్రతకాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది.

# సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేసిన పిఏసి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడాలో గల శ్రీ అలర్మేల్ మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభయాంజనేయ స్వామి వార్ల దేవస్థాన సముదాయములో జరిగినసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి చతుర్ధ(4వ) వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉట్ల కృష్ణ, నర్సింహ యాదవ్, ఉట్ల దశరథ్, రాధ కృష్ణ యాదవ్,మాధవి, రమేష్,మణిరత్నం, ప్రసాద్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ సైన్యానికి మద్దతుగా మాణిక్య ప్రభు మందిరంలో ప్రత్యేక పూజలు

**జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పత్తేపురం ప్రభాకర్ రెడ్డి**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబ్ పేట్: యుద్ధ వాతావరణ పరిస్థితులలో భాగంగా భారత్ సైన్యానికి మద్దతుగా భారత దేశ సరిహద్దులను రక్షించడానికి, పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టడానికి, ఉగ్రవాద దాడులను ధీటుగా ఎదుర్కోవడానికి మరియు భారత పౌరులని రక్షించడానికి భారత సైన్యానికి మరింత బలం,శక్తి సిద్ధించాలని కోరుకుంటూ నవాబుపేట మండల కేంద్రంలో నాలుగవ దత్తావతారమైన (చతుర్ధ దత్తావతార్) శ్రీ సద్గురు మాణిక్య ప్రభు మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పత్తేపురం ప్రభాకర్ రెడ్డి,సారా విజయ్, సంజీవ రెడ్డి రాంరెడ్డి,నీలి కృష్ణయ్య,సారా ప్రభాకర్, బుస శేఖర్,శ్రీశైలం, గోపాల్,మాణిక్య ప్రభునగర వాసులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనడం జరిగింది.

# బంద్ పిలుపుకు స్పందన లేదు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్

ప్రతిపక్ష టీఆర్ఎస్ బీజేపీ పార్టీలు ఇచ్చిన వేములవాడ బందు పిలపుకు ఎలాంటి స్పందనాలేదనీ బందు పూర్తిగా విఫలమైందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు కనికరపు రాకేష్ అన్నారు ఎవరెన్ని కుట్రలు చేసినా రాజన్న గుడి అభివృద్ధి ఆగదన్నారు.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజన్న గుడి వేములవాడ పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక రమేష్ పులి రాంబాబు తోటరాజు నాగుల రవీందర్ నాగుల విష్ణు నాగుల రాము సాబీర్ అబ్బాటి చందు దూలం భూమేష్, అక్కనపెల్లి నరేష్, కుతాడి రాజేశం అరుణ్ తేజ చారి కొక్కుల బాలు గుర్రం తిరుపతి తదితరులు ఉన్నారు.

# ఘనంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు



నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 14 :

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బాలసాధనంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి. సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు అనాథ పిల్లల మధ్యలో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపు కున్నరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల సాధనంలో అనాథ పిల్లలకోసం %ూజుణ% టీవీని వారి సొంత డబ్బులతో ,వారి విద్యకు మరియు పిల్లల ఆనందం కోసం %ూజుణ% టీవీని మరియు పిల్లల కొరకు నాప్కిన్స్ డొనేట్ చేసిన ఎమ్మెల్యే . అనంతరం పిల్లలందరూ కలిసి ఎమ్మెల్యే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే వారికి ఎల్ఈడి టీవీ అందించినందుకు ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి , పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ ,మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, మున్సిపల్ కౌన్సిలర్లు, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,సత్యం సెట్, మాణిక్ ప్రభుసేట్, తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో సత్తా చాటిన స్వర్షిత

- **మలేషియాలో ప్రతిభ కనబర్చిన స్వర్షిత ను అభినందిస్తున్న మండల ప్రజలు**
- **మాస్టర్ మహేష్ ,మాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ ఒకినావా గోజు టైపా సిటీ 21 ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం పులుమామిడి గ్రామానికి చెందిన స్వర్షిత కటా లో గోల్డ్ మెడల్ ,కుమిటీలో సిల్వర్ మెడల్ సాధించింది. గత 3,4 సంవత్సరాల నుండి చిట్టిగిద్ద గ్రామానికి చెందిన మాస్టర్ మహేష్ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా కరాటే లో శిక్షణ ఇస్తున్నాడు. ముఖ్యంగా అమ్మాయిలు సమాజంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎదుర్కొనుటకు కచ్చితంగా కారటె నేర్చుకోవాలని శిక్షణ ఇస్తున్నాడు.ఇందులో భాగంగా గతంలో కూడా నవబ్ పేట్ మండలానికి చాలా మెడల్స్ తెప్పించాడు.అదేవిధంగా ఇప్పుడు కూడా పులిమామిడి గ్రామానికి చెందిన స్వర్షిత మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ తో పాటు సిల్వర్ మెడల్ కూడా సాధించడం జరిగింది.స్వర్షిత మాస్టర్ మహేష్ , మాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ తీసు కోవడం జరిగింది.ఈ సందర్భంగా మాస్టర్ మహేష్ మాట్లాడుతూ స్వర్షితను స్ఫూర్తిగా తీసుకొని తల్లిదండ్రులు వారి పిల్లలకి శిక్షణ శిక్షణ ఇప్పించాలని వారిని వారు కాపాడుకోవడానికి కరాటే ఉపయోగపడుతుందని , అమ్మాయిల ఆత్మరక్షణ కొరకు శిక్షణ ఇస్తానని ఈ సందర్భంగా మాస్టర్ మహేష్ చెప్పడం జరిగింది..

# వివాహ వేడుకల్లో పాల్గొన్న నేతలు





తాండూరు / మే 14 :

తాండూరులో జరిగిన వివిధ వివాహ వేడుకల్లో రాజకీయ నేతలు పాల్గొన్నారు. బుధవారం తాండూరు డివిజన్ పరిధిలో జరిగిన వివాహాలకు వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పట్టణం లోని జె ఎం ఎస్ పంక్షన్ హాల్లో జరిగిన రిపోర్టర్ లక్ష్మన్ అన్న కొడుకు అక్షయ్, లక్ష్మిదేవి పెళ్లి వేడుకల్లో నేతలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ కమీషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్ పటేల్, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్ల స్థలాలకు కొనుగోలు చేసిన భూమి

**పట్టాలు ఇవ్వని అధికారులు**

**ఇది అదునుగా ఆక్రమించుకున్న పక్క రైతు**

**పట్టించుకోని అధికారులు... నిర్లక్ష్యానికి నిరసనగా**

**రిలే నిరసన దీక్షలు చేపట్టిన గ్రామస్తులు**







గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 14:

గట్టుపల్ మండలం వెల్మకన్నె గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఆనాటి టిడిపి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కొనుగోలు చేసిన భూమిలో గ్రామస్తులు సైకృత లోపంతో అధికారులు పట్టాలు ఇవ్వలేదు. ఇది అదునుగా భావించిన పక్కా రైతు ఇట్టి ప్రభుత్వ భూమి నుండి ఆక్రమించుకు న్నారు. ప్రభుత్వానికి సంబంధించిన భూమి ఆక్రమణకు గురి అయిన పట్టించుకోని గట్టుప్పల్ తహసీల్దార్ మరియు ఆర్డిఓ అధికారుల నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ భూమిలో గ్రామస్తులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో 1999 సంవత్సరంలో సర్వే నంబర్లు రికార్డు ప్రకారం 56,57 కేటాయించినా అట్టి ఇళ్ల స్థలాలు 55 సర్వే నెంబర్లో పొజిషన్ ఇవ్వడం జరిగినది. ఆనాటి టీడీపీ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించగా అప్పటి పరిస్థితుల దృష్ట్యా వారు ఇల్లు కట్టుకోలేక పోయారు. తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని గ్రామ సభ ద్వారా ఏర్పాటు చేసి ప్రతిపాదన చేసి మండల అధికారులకు గ్రామాభివృద్ధికి ఉపయోగపడాలని తీర్మానం చేసి పంపడం జరిగింది. ఆనాటి నుండి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకోకపోవడం వలన పక్క పట్టదారు ఆక్రమించుకున్నారని గత నెల 21/04/25 రోజున మండల సర్వేయర్ తో కలసి నిర్వహించిన సర్వే చేసి 55 సర్వే నెంబర్లో 2ఎకరాల 37 గుంటలు పట్టా ఉంది అది పట్టాదారుకు కొలిచి ఇచ్చారు. ఆరోజు పక్క పట్టాదారుకు నోటీస్ పంపినా రాలేదు .ఆ 55 సర్వే నెంబర్ భూమిలో మిగతా భూమి ఇళ్ల స్థలాలు కోసం కేటాయించిన భూమి 6 ఎకరాలు ఉన్నది ఆ 6 ఎకరాల్లో ఒక ఎకరం ఆక్రమించుకున్నాడని పంచనామా నిర్వహించినారు .ఆ పంచనామా పత్రం ఇవ్వమంటే మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని గట్టుపల్ తాహసిల్దార్అంటున్నారు. తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ గత ఆరు నెలలుగా గ్రామస్థుల తరపున ఐదు సార్లు పిర్యాదు చేయగా, మండల రెవిన్యూ అధికారి పట్టించుకోవడం లేదనీ, ఆర్డిఓ,మరియు ప్రజావాణిలో కలెక్టర్ గారికి 5/5/2025 పిర్యాదు చేయడం జరిగినది. ఈ విషయమై 7/5/2025 రోజున తాహసిల్దారునుపత్రికా విలేకరులు వివరణ అడగగా ఆక్రమణ నిజమే సర్వే చేసి హద్దులు నిర్మిస్తామని చెప్పారు. బుధవారం తాహసిల్దార్ చండూరు డిఐని తీసుకువచ్చి పక్క పట్టదారులకు నోటీసులు పంపి సర్వే చేయడానికి వచ్చి సర్వే చేయకుండా సంబంధం లేని ,పొంతన లేని సమాధానం చెప్పి సర్వే చేసి హద్దులు నిర్ణయించ కుండా సమస్యను జటిలం చేయడంతో కోట్ల విలువలు చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడేంతవరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని నిరసన చేపట్టిన యువత హెచ్చరించారు.

# శ్రీ షిర్డీ సాయిబాబా స్వామి ఆలయంలో ఎమ్మెల్యే సంజీవ రెడ్డి ప్రత్యేక పూజలు



నీలగిరివార్త నారాయణఖేడ్ మే 14 :

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి. సంజీవ రెడ్డి జన్మ దిన సందర్భంగా శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే దంపతులు నిర్వహించారు బుధవారం సాయి బాబా ఆలయంలో ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు గజ మాలతో సన్మానించి ఆలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేరుగా గ్రామంలో సమావేశమైన ఎమ్మెల్యే బిఎల్ఆర్



నీలగిరివార్త /మే 14/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామంలో త్రాగు నీటి మరియు కరెంట్ సమస్యలపై అధికారులతో కలసి గ్రామ స్థుల సమక్షంలో సమావేశం అయిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గ్రామస్థుల నుంచి సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని సూచించారు.

అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు మరలా పునరా వృతం కాకుండా శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా చర్యకు తీసుకోవాలని అన్నారు. నేరుగా ఎమ్మెల్యే తమ గ్రామానికి వచ్చి సమస్యలు తెలుసుకున్నందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఘన స్వాగతం, శాలువాతో సన్మానం చేసిన కుడుము సత్యనారాయణ

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కైలాసు శ్రీనివాస్ కు, పార్టీ అబ్జర్వర్స్ శ్రీ వేణుగోపాల్ యాదవ్కు , సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ సత్యనారాయణ గౌడ్ కు, అలాగే యువ, ఉత్తేజభరిత నాయకులు ఎల్లారెడ్డి శాసన సభ్యులు శ్రీ మదన్మోహన్ . మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం పార్టీ నేతల ఏకతాటిపై నడుస్తున్న చైతన్యాన్ని ప్రతిబింబిస్తూ, అందరినీ ఆకట్టుకుంది.



# పోగొట్టుకున్న 21 సెల్ ఫోన్లను అందజేసిన ఏఎస్పి మౌనిక

**ఒకేసారి పోగొట్టుకున్న ఇరవై ఒక్క ఫోన్లు అందజేత**

**పోగొట్టుకున్న ఫోన్ వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి**

**ప్రత్యేక పోర్టర్ లో కేసు నమోదు చేస్తాం**

**కేసు చేదించిన ఎస్ హెచ్ ఓ , ఎస్సైలను కానిస్టేబుల్‌లను అభినందించిన ఏఎస్పి**







దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల వివిధ ప్రాంతాలలో పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బుధవారం దేవరకొండ పోలీస్స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో పోగొట్టుకున్న వారికి ఇరవై ఒక్క సెల్ ఫోన్ లను అందించారు. వీటి విలువ సుమారు నాలుగు లక్షల 59 వేల రూపాయలు ఉంటుందని ఆమె తెలిపారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే తమకు ఫిర్యాదు అందించారని ప్రత్యేక పోర్టర్లో నమోదు చేసుకొని ఎఫ్ఐఆర్ చేస్తామని తెలిపారు. ఫోన్లు దొంగలించిన వారు సిమ్మును ఫోన్లో వేసిన వెంటనే తమకు సమాచారం అందుతుందని తద్వారా వారిని గుర్తించి సెల్ఫోన్లు రికవరీ చేస్తామని తెలిపారు. గతంలో వస్తు దొంగతనాలు ఎక్కువగా జరిగేవని ప్రస్తుతం అవి పూర్తిగా తగ్గిపోయినాయి అని తెలిపారు. ఈ సెల్ఫోన్లను రికవరీ చేయడంలో దేవరకొండ ఎస్ హెచ్ ఓ నరసింహులు, ఎస్సైలు అజ్మీరా రమేష్, రవ్వ కోటేష్, పి. మౌనిక, షేక్ చాంద్ పాషా రైటర్, గుగులోతు రాజారాం రైటర్ , అసిస్టెంట్ రైటర్ గెలముని యాదయ్య, వరలక్ష్మి ,ఇమ్రాన్ , రమా రామ్ లను ఏఎస్పి అభినందించారు.

# పోగొట్టుకున్న సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించిన ఏ ఎస్ పి పి.మౌనిక



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల వివిధ ప్రాంతాలలో పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బుధవారం దేవరకొండ పోలీస్స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో పోగొట్టుకున్న వారికి ఇరవై ఒక్క సెల్ ఫోన్ లను ఏ ఎస్ పి మౌనిక అందించారు. వీటి విలువ సుమారు నాలుగు లక్షల 59 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే తమకు ఫిర్యాదు అందించారని తెలిపారు. వాటిని ప్రత్యేక పోర్టర్లో నమోదు చేసి తర్వాత, ఫోన్లు దొంగలించిన వారు సిమ్మును ఫోన్లో వేసిన వెంటనే తమకు సమాచారం అందుతుందని తద్వారా వారిని గుర్తించి వాటిని రికవరీ చేస్తామని తెలిపారు. . ఈ సెల్ఫోన్లను రికవరీ చేయడంలో దేవరకొండ ఎస్ హెచ్ ఓ నరసింహులు, ఎస్సైలు అజ్మీరా రమేష్, రవ్వ కోటేష్, పి. మౌనిక, షేక్ చాంద్ పాషా రైటర్, గుగులోతు రాజారాం రైటర్ , అసిస్టెంట్ రైటర్ గెలముని యాదయ్య, వరలక్ష్మి ,ఇమ్రాన్ , లను ఏ ఎస్ పి అభినందించారు.

# శివపార్వతుల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంతో మారుమ్రోగిన మొగలాయి కోట**

**దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం , సీఆర్కే. సూర్యాపేట జిల్లా



శివపార్వతుల దీవెనలతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. అనంతగిరి మండలం మొగలాయి కోట గ్రామంలో పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆ పరమ శివుని అనుగ్రహంతో ప్రజలు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఆలయాలు నిర్మించుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన ప్రజలందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. ప్రతిష్ట మహోత్సవంలో ప్రజలు తండోపతండాలుగా ఆలయాల జరిగే ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. గ్రామం అంతా హర హర మహాదేవ శంభో శంకర అనే కీర్తనలతో మార్మోగి పోయాయి. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఈ కార్యక్రమంలో మొగలాయికోట మాజీ సర్పంచ్ పొరల్ల ఉమా సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోండ్రు వెంకటరత్నం, శింగారెడ్డి నారాయణరెడ్డి, ఎస్ అప్పిరెడ్డి, అల్లేబోయిన శివ, నూకల శీను, పోల్లా పూర్ణ పెళ్లికొడుకు వెంకటేశ్వర్లు, మొగలాయికోట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉయ్యాల

**శిశు మరణాలను తగ్గించేందుకు ఉయ్యాల**

**ఉయ్యాలలో వేసిన శిశువును నలగొండ శిశు గృహకు తరలింపు**

**శిశువులను వదిలించుకుని తల్లులు**

**మానవత్వంతో ఆలోచించాలి**

**స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ లో ఉయ్యాల కార్యక్రమం**

**ప్రారంభించిన దేవరకొండ ఏ ఎస్ పి పి. మౌనిక ఐపీఎస్, సిడిపిఓ చంద్రకళ**





దేవరకొండ నీలగిరి వార్త

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు దేవరకొండ పట్టణంలో గల ప్రసూతి వైద్యశాల (ఏరియా హాస్పిటల్) లో సిడిపిఓ చంద్రకళ ఆధ్వర్యంలో ఉయ్యాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏ ఎస్ పి పి. మౌనిక , సిడిపిఓ చంద్రకళలు మాట్లాడుతూ తల్లిదండ్రులకు భారంగా పెంచలేని స్థితి అనిపించిన శిశువులను అనారోగ్యం కారణంగా జన్మించిన శిశువులను అలాగే శిశువులకు జన్మనిచ్చి సమాజానికి భయపడి జన్మనిచ్చిన శిశువులను ఎక్కడో చెత్తకుప్పలోను కాలువల్లోనూ పడేస్తూ ఎన్నో శిశు మరణాలకు కారణాలు అవుతున్న సమయం లో అటువంటి అనర్థాలు జరగకుండా అనడమే ఈ ఉయ్యాల కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అటువంటి శిశువులను ఈ యొక్క ఉయ్యాలలో వేయడం వలన ఆ యొక్క శిశువులను జిల్లా పరిధిలో గల శిశుగృహకు పంపించి ఆ యొక్క శిశువు ఆలనా పాలనను చూసుకోవడం జరుగుచున్నది అలాగే ఎవరికైనా పిల్లలు దత్తత కావాలి అనుకుంటే అట్టి తల్లిదండ్రులకు లీగల్ గా చట్టపరమైన దత్తత ఇవ్వడం జరుగుతుంది కావున ఈ యొక్క విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలిసేలా అందరూ కృషిచేయాలని వివరించారు .

ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పటల్ సూపర్డెంట్ రవి ప్రకాష్ ,చైల్డ్ ప్రొటక్షన్ కమిటీ చైర్మెన్ చింత కృష్ణయ్య, లీగల్ ఆఫీసర్ వెంకన్న, సోషల్ వర్కర్ అంజలి, రమణి, శిశు గృహ మేనేజర్ దుర్గ భవాని, సిడిపిఓ చంద్రకళ సూపర్వైజర్స్ విజయలక్ష్మి, చిట్టెమ్మ,రాధా, ఏరియా హాస్పిటల్ మెడికల్ . సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్ మరియు అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా చక్రస్నానం



**మహా పూర్ణాహుతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు**

**వందలాదిగా పాల్గొన్న భక్తజనం**

**సుదర్శన నామస్మరణలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లా కేంద్రంలోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవ కార్యక్రమాలు బుధవారం నాడు చక్రస్నానంతో మరియు మహా పూర్ణాహుతి,శ్రీ పుష్పయాగంతో ముగిశాయి. బుధవారం తెల్లవారుజాము నుండి స్వామివారికి మేలుకొలుపు ఆరాధన, బాలభాగం,మూల మంత్ర హోమాలు, ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధనలు, యజ్ఞాచార్యులు నల్లాన్ చక్రవర్తుల హరిచరణ్ ఆచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నవకలశ తిరుమంజన స్నపనం నిర్వహించి చక్ర పెరుమాళ్ళతో ఆలయంలోని ఈశాన్య భాగంలో ఉన్న కోనేరులో చక్రస్నానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు వందలాదిగా పాల్గొని తరించారు. తదనంతరం తీర్థప్రసాదాలు అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. రాత్రి ద్వాదశ ఆరాధనలు, శ్రీ పుష్ప యాగం ధ్వజ అవరోహణం, ఏకాంత సేవలు నిర్వహించి 12 రకాల ప్రసాదాలు నివేదన చేసి భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు, సంకర్షణ ఆచార్యులు, శ్రీ హరి ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు,ఆండాళ్ గోష్ఠి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాల అనంతరం పండితులకు చందన తాంబూలాదులతో సన్మానించారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు




**రాంగ్ రూట్ ప్రయాణం ప్రమాదకరం**

**ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్**

నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం, సీఆర్కే...

రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. కోదాడ పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ సమీపంలో వాహన చోదకులకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు పలు వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ, వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని తెలిపారు. రాంగ్ రూట్ ప్రయాణలు అసలు చేయవద్దని వాహన చోదకులకు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పమన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బైకులకు సైలెన్సర్లు తీసేసి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సిబ్బంది ఆటో డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ర్యాగ అరుణ్ , డాక్టర్ భవిష్య యాదవ్ పెళ్లిరోజు సందర్భంగా..

**బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో**

**ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో మజ్జిగ పంపిణీ**

**బీసీఉద్యమనేత పచ్చిపాల రామకృష్ణయాదవ్**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:బీసీసంక్షేమసంఘంజాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,తనయుడు బీసీయువ నేత బిసి విద్యార్థి సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ డాక్టర్ భవిష్య పెళ్లిరోజు సందర్భంగా బిసివిద్యార్థి సంఘ ఆధ్వర్యంలో మునగాల మండలముకుందాపురంలోని ఇందిరాఅనాధవృద్ధాశ్రమంలో బీసీఉద్యమనేత పచ్చిపాల రామకృష్ణ యాదవ్,అనాధలు వృద్ధులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమంకోసం 40 సంవత్సరాలుగా పోరాటం చేసి పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ గురుకులాలు ఉద్యోగాల భర్తీ కోసమే ఎన్నో వేల పోరాటాలు చేశారని అలాంటి మహానుభావుడు ఉద్యమ వారసుడుగా డాక్టర్ ర్యాగ అరుణ్ ,తండ్రి ఉద్యమానికి బాసటగాఎంతోమందిపేద విద్యార్థులు సంక్షేమంకోసం వారి విద్య కోసం కృషి చేశారని పేదలు సమస్యలపై ఎప్పుడు వెళ్ళినా నేనున్నాను అంటూ సహాయం చేసే గుణం ఉన్న యువ నాయకుడని వారికి భవిష్యత్తులో ఎన్నో పదవులు రావాలని కోరుకుంటూ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పెళ్లిరోజు

**వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన శంకరన్న ఫాలోవర్ కేతావత్ ప్రతాప్ నాయక్**




నీలగిరి వార్త / మే 14 /నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నల్లగొండ జిల్లా డిసిసి ప్రెసిడెంట్, శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ – లలిత దంపతులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గ్రామస్తులు శివాలయంలో ప్రత్యేక పూజలుచేసి అనంతరం వారి ఇంటి దగ్గర కేక్ కట్ చేసి సన్మాన కార్యక్రమం చేశారు.

# దేవరకొండ గాంధీ నగర్‌లో దొంగతనం

**తులం నర బంగారం వెండి వస్తువులు**

**పదివేల నగదు అపహరణ**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని గాంధీ నగర్‌లో నివాసం ఉండే వి. శ్యాం సుందర్రావు ఇంటిలో మంగళవారం రాత్రి ఎవరు లేని సమయంలో చోరీకి యత్నించి తులం నర బంగారం పదివేల రూపాయల నగదు వెండి చిన్న వస్తువులు అపహరణకు గురైనట్లు బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుడు నలగొండ ఎన్జీ కాలేజీ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడని కుటుంబ సభ్యులతో ఊరికి వెళ్లగా ఇంటిలో తన పెద్ద కుమార్తె తాళం వేసి పక్కింట్లో బుధవారం ఉదయం 6 గంటలకు ఇంటి వెళ్లి చూడగా దొంగలు తాళాలు పగలగొట్టి చోరీకి యత్నించారని తెలిపింది బాధితుడు అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు దేవరకొండ సీఐ నరసింహులు తెలిపారు . ఈ దర్యాప్తులో ఎస్సైలు రవ్వ , కోటేష్, నారాయణరెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని కోదాడ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ కొక్కిరేణి గ్రామశాఖ



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 14

మునగాల:కోదాడ డిపో నుండి మునగాల మండల కేంద్రముమీదుగా గణపవరం, తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి ,వెలిదండ, కీతవారి గూడెం,మరియు హుజూర్నగర్ వరకు బస్సు సౌకర్యం లేక నాలుగు మండలాల ,రైతులు, ప్రజలు ,వృద్ధులు,వికలాంగులు విద్యార్థినీ,విద్యార్థులు వ్యాపారస్తులు, చాలాతీవ్రమైన ఇబ్బందిగురివుతున్నారు.జూన్ నెలలోకాలేజీలు ,స్కూల్స్ ,ఉన్నందున విద్యార్థిని, విద్యార్థులకుచాలా ఇబ్బందికిగురిఅవుతున్నారు.గతంలో స్థానిక ఎమ్మెల్యే కి విన్నవించడం జరిగింది. బస్సు తక్షణమే రెగ్యులర్ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ రావు,కి కొక్కిరేణి సిపిఎం పార్టీ గ్రామశాఖఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీజిల్లానాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,పార్టీ కోదాడ టౌన్ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు,గ్రామశాఖకార్యదర్శి మండలకమిటీసభ్యులు, నందిగామ సైదులు, రేఖ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి రాజీవ్ యువ వికాసం రుణాలు మంజూరు చేయాలి

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పానుగోటి రంగా

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 14



మునగాల:రాజీవ్ యువవికాసం సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి రుణాలు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పానుగోటి రంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణాల మంజూరు కోసం విధించిన నిబంధనలను వెంటనే విరమించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అనేక షరతులు విధించి రుణ లబ్దిదారుల సంఖ్యను తగ్గించడానికి అధికారులు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని లేని పక్షంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభసభ్యుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో దరఖాస్తు దారులకు అండగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాజీవ్ యువ వికాసం రుణాల మంజూరు కోసం క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ (సిబిల్) ను ప్రమాణికంగా చూడొద్దని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాల మంజూరు విషయంలో సిబిల్ ఉంటేనే రుణాలు వస్తాయని, లేకపోతే రుణాలు రావని రాష్ట్రంలోని జిల్లాల అధికారులు అంటు న్నారని, దీంతో యువత తీవ్ర అందోళనకు గురవుతోందన్నారు.ఇటు ఉద్యోగాలు రాక,అటు స్వయం ఉపాధి కోసం రుణాలు అందక యువశక్తి నిర్వీర్యమయ్యే అవకాశం ఉందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సిబిల్ చాలా తక్కువగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలకు న్యాయం జరుగుతుందన్న ఆశతో యువత ఉండేదని, ఇప్పుడు ఇలాంటి కఠినతరమైన నిబంధనలు పెట్టి యువత భవిష్యత్తును అందకారంలోకి నెట్టి వేస్తోందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వంయం ఉపాధి కల్పించేందుకు రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు సబ్సిడీ కింద రుణాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దీని బడ్జెట్ ను రూ. 6వేల కోట్ల నుంచి రూ. 15వేల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. రుణాల మంజూరులో స్థానిక ఎమ్మెల్యే, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సెలక్షన్ ప్రాసెస్ లో బ్యాంకుల జోక్యం లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# పలు శుభకార్యములలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లె లో జరిగిన సావనపెల్లి జ్యోతి- శ్రీనివాస్ కూతురు ప్రిన్సీ నూతన వస్త్రాలంకరణ వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గుడిసె సదానందం నల్ల సతీష్ రెడ్డి గుడిసె దేవరాజు గుడిసె అనిల్ అన్నాడి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .వేములవాడ నియోజక వర్గంలోని రుద్రంగి మండల కేంద్రం వేములవాడ పట్టణం చందుర్తి మండలం కిష్టం పేట గ్రామాల్లో జరిగిన వివాహా వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్ మాజీ సర్పంచులు రమేష్, చిలుక అంజి బాబు కిషన్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ మంచే రాజేశం లావణ్య కంటే రెడ్డి నాగులపెల్లి రవి గెంటే ప్రశాంత్ ఉప్పులుటి గణేష్, చెప్యాల గణేష్, ఎండీ బాబా గుడిసె దేవరాజు మరిగడ్డ నరేష్ కాదాసు లక్ష్మణ్ రాగుట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

## పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు



ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కైలాసు శ్రీనివాస్ రావు, పార్టీ అబ్జర్వర్స్ శ్రీ వేణుగోపాల్ యాదవ్ , సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ సత్యనారాయణ గౌడ్ , అలాగే యువ, ఉత్తేజభరిత నాయకులు ఎల్లారెడ్డి శాసన సభ్యులు శ్రీ మదన్మోహన్ రావు ,మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ , ఏఎంసీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకట్రామిరెడ్డి , ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా , ప్రశాంత్ గౌడ్ పలువురు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరం సమిష్టిగా పోరాడితేనే స్థానిక సంస్థలు విజయం లభిస్తుందని. సమిష్టిగా లేకపోతే విజయం సాధించలేమని తెలియజేయడం జరిగింది.

# హెలికాప్టర్లు మంత్రులకు అవసరమా రాజనాల విన్నపం

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగాలేదని. పలు సందర్భంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజల వివరిస్తున్న పరిస్థితులను తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పరిస్థితులను తెలిసి మంత్రులు ఎమ్మెల్సీలు కొంతమంది హెలికాప్టర్లు వాడుకోవడం అవసరమా

ముఖ్యమంత్రి కి హెలికాప్టర్. అంటే సమయం సరిపోదు గనుక సీఎం వాడటంలో తప్పులేదు . కానీ మంత్రులకు కొంతమందికి అనవసరంగా సీఎం కూడా చాలా సందర్భంలో స్పెషల్ ఫ్లైట్లు లో ఢిల్లీ వెళ్లడం వల్ల చాలా డబ్బు వృధా అవుతుంది గనుక డొమెస్టిక్ ఫ్లైట్లకు వెళితే డబ్బు ఆదా చేయడం. ప్రజలతో కలిసి వెళితే కాంగ్రెస్ పార్టీకి మంచి సీఎం మంచి పేరు వస్తుంది. చిన్న రాష్ట్రం. తిప్పి కొడితే. ఎట్లా వెళ్లిన 300 కిలోమీటర్లు నుండి 400 కిలోమీటర్లు. రోడ్డు మార్గం ఉంటుంది. గతంలో సీఎం వైయస్సార్ తప్ప మంత్రులు వాడేవారు కాదు.మంత్రులు పర్యటనలు రోడ్డు లేదా రైలు మార్గంలో ప్రయాణించేవాళ్లు పొన్నాల లక్ష్మయ్య ట్రైన్ లేదా రోడ్డుమార్గంలో ప్రయాణం చేసి ప్రజల మన్నాల ప్రజలతో సమానం సమానంగా ఉండేవారు పొందేవారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులు దుర్యోగం చేశారు.



ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బులను దుర్వినియోగం వృధా చేయొద్దని నేను కాంగ్రెస్ నాయకుడిగా రాజనాల శ్రీహరి ప్రేమతో కాంగ్రెస్ పార్టీకి మీద ఉన్న ప్రేమతో మళ్లీ మళ్లీ అధికారం రావాలని. సీఎం రేవంత్ రెడ్డి కావాలని కోరుకుంటూ. మీ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అధిష్టానానికి విన్నపం.

# కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కైలాసు శ్రీనివాస్ రావు ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను 1985 నుంచి గత 40 సంవత్సరాల నుంచి ఒకటే పార్టీలో ఉన్నానని ఎక్కడ కూడా పదవులు ఆశించలేదని తన జీవిత కాలం పార్టీ అభివృద్ధి కోసమే కృషి చేశానని తెలియ జేయ డం జరిగింది . అంతేకాకుండా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ స్పీచ్ ఇచ్చినప్పుడు కాలభైరవ స్వామి టెంపుల్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేపించిన యువ నాయకుడు మదన్మోహన్ అని తెలియజేయడం జరిగింది. అంతేగాకుండా కాళేశ్వరం ప్రాజెక్టుకు 24 కోట్ల ప్యాకేజీ కూడా ఇప్పిచ్చిన ఘనతం మదన్మోహన్ కి దక్కుతుందని కైలాస్ శ్రీనివాసరావు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అబ్జర్వర్స్ శ్రీ వేణుగోపాల్ యాదవ్క , సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ సత్యనారాయణ



గౌడ్ , అలాగే యువ, ఉత్తేజభరిత నాయకులు ఎల్లారెడ్డి శాసనసభ్యులు శ్రీ మదన్మోహన్ . మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ , ఏఎంసీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకటరామిరెడ్డి,మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశమొల సాయిబాబా పలువురు పాల్గొనడం జరిగింది.

# కరాటేలో సత్తా చాటిన స్వర్షిత

- మలేషియాలో ప్రతిభ కనబర్చిన స్వర్షిత ను అభినందిస్తున్న మండల ప్రజలు
- మాస్టర్ మహేష్ ,మాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ ఒకినావా గోజు టైపా సిటీ 21 ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం పులుమామిడి గ్రామానికి చెందిన స్వర్షిత కటా లో గోల్డ్ మెడల్ ,కుమిటీలో సిల్వర్ మెడల్ సాధించింది. గత 3,4 సంవత్సరాల నుండి చిట్టిగిద్ద గ్రామానికి చెందిన మాస్టర్ మహేష్ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా కరాటే లో శిక్షణ ఇస్తున్నాడు. ముఖ్యంగా అమ్మాయిలు సమాజంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎదుర్కొనుటకు కచ్చితంగా కారటె నేర్చుకోవాలని శిక్షణ ఇస్తున్నాడు.ఇందులో భాగంగా గతంలో కూడా నవబ్ పేట్ మండలానికి చాలా మెడల్స్ తెప్పించాడు.అదేవిధంగా ఇప్పుడు కూడా పులిమామిడి గ్రామానికి చెందిన స్వర్షిత మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ తో పాటు సిల్వర్ మెడల్ కూడా సాధించడం జరిగింది.స్వర్షిత మాస్టర్ మహేష్ , మాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాస్టర్ మహేష్ మాట్లాడుతూ స్వర్షితను స్ఫూర్తిగా తీసుకొని తల్లిదండ్రులు వారి పిల్లలకి శిక్షణ శిక్షణ ఇప్పించాలని వారిని వారు కాపాడుకోవడానికి కరాటే ఉపయోగపడుతుందని , అమ్మాయిల ఆత్మరక్షణ కొరకు శిక్షణ ఇస్తానని ఈ సందర్భంగా మాస్టర్ మహేష్ చెప్పడం జరిగింది..

# పేదల ఇండ్ల స్థలాలకు కొనుగోలు చేసిన భూమి

**పట్టాలు ఇవ్వని అధికారులు**

**ఇది అదునుగా ఆక్రమించుకున్న పక్కరైతు**

**పట్టించుకోని అధికారులు... నిర్లక్ష్యానికి నిరసనగా**

**రిలే నిరసన దీక్షలు చేపట్టిన గ్రామస్తులు**





గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 14:

గట్టుపల్ మండలం వెల్మకన్నె గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఆనాటి టిడిపి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కొనుగోలు చేసిన భూమిలో గ్రామస్తులు సైకృత లోపంతో అధికారులు పట్టాలు ఇవ్వలేదు. ఇది అదునుగా భావించిన పక్కా రైతు ఇట్టి ప్రభుత్వ భూమి నుండి ఆక్రమించుకున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన భూమి ఆక్రమణకు గురి అయిన పట్టించుకోని గట్టుప్పల్ తహసీల్దార్ మరియు ఆర్డిఓ అధికారుల నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ భూమిలో గ్రామస్తులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో 1999 సంవత్సరంలో సర్వే నంబర్లు రికార్డు ప్రకారం 56,57 కేటాయించినా అట్టి ఇళ్ల స్థలాలు 55 సర్వే నెంబర్లో పొజిషన్ ఇవ్వడం జరిగినది. ఆనాటి టీడీపీ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించగా అప్పటి పరిస్థితుల దృష్ట్యా వారు ఇల్లు కట్టుకోలేక పోయారు. తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని గ్రామ సభ ద్వారా ఏర్పాటు చేసి ప్రతిపాదన చేసి మండల అధికారులకు గ్రామాభివృద్ధికి ఉపయోగపడాలని తీర్మానం చేసి పంపడం జరిగింది. ఆనాటి నుండి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకోకపోవడం వలన పక్క పట్టదారు ఆక్రమించుకున్నారని గత నెల 21/04/25 రోజున మండల సర్వేయర్ తో కలసి నిర్వహించిన సర్వే చేసి 55 సర్వే నెంబర్లో 2ఎకరాల 37 గుంటలు పట్టా ఉంది అది పట్టాదారుకు కొలిచి ఇచ్చారు. ఆరోజు పక్క పట్టాదారుకు నోటీస్ పంపినా రాలేదు .ఆ 55 సర్వే నెంబర్ భూమిలో మిగతా భూమి ఇళ్ల స్థలాలు కోసం కేటాయించిన భూమి 6 ఎకరాలు ఉన్నది ఆ 6 ఎకరాల్లో ఒక ఎకరం ఆక్రమిం చుకున్నాడని పంచనామా నిర్వహించినారు .ఆ పంచనామా పత్రం ఇవ్వమంటే మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని గట్టుపల్ తాహసిల్దార్అంటున్నారు. తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ గత ఆరు నెలలుగా గ్రామస్థుల తరపున ఐదు సార్లు పిర్యాదు చేయగా, మండల రెవిన్యూ అధికారి పట్టించుకోవడం లేదనీ, ఆర్డిఓ,మరియు ప్రజావాణిలో కలెక్టర్ గారికి 5/5/2025 పిర్యాదు చేయడం జరిగినది. ఈ విషయమై 7/5/2025 రోజున తాహసిల్దారునుపత్రికా విలేకరులు వివరణ అడగగా ఆక్రమణ నిజమే సర్వే చేసి హద్దులు నిర్మిస్తామని చెప్పారు. బుధవారం తాహసిల్దార్ చండూరు డిఐని తీసుకువచ్చి పక్క పట్టదారులకు నోటీసులు పంపి సర్వే చేయడానికి వచ్చి సర్వే చేయకుండా సంబంధం లేని ,పొంతన లేని సమాధానం చెప్పి సర్వే చేసి హద్దులు నిర్ణయించ కుండా సమస్యను జటిలం చేయడంతో కోట్ల విలువలు చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమిం చుకున్న పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అధికారులు ప్రభుత్వ భూమిని కాపా డేంతవరకు ఉద్యమాలను ఉదృతం చేస్తామని నిరసన చేపట్టిన యువత హెచ్చరించారు.



# గ్రీన్ ఇండియా హరిత సేవలో పాల్గొని కాళేశ్వరంలో మొక్కలు నాటిన కిరణ్

## వేములవాడ నియోజకవర్గం హరిత సేన అధ్యక్షులు నీరటి కిరణ్ కుమార్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గం హరిత సేన అధ్యక్షులు నీరటి కిరణ్ కుమార్ తన జన్మదినం సందర్భంగా హరిత సేనలో పాల్గొని కాళేశ్వరంలో మొక్కలు నాటినారు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినీపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా హరిత సేన కార్యక్రమంలో భాగంగా కాళేశ్వరం ఆలయంలో దర్శనం చేసుకొని పంపు హౌస్ ఆవరణలో మొక్కలు నాటిన నీరాటి కిరణ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా యొక్క జన్మదినం సందర్భంగా హరిత సేన లో భాగంగా మొక్కలు నాటడం సంతోషంగా ఉందని పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన హరిత సేన కార్యక్రమం అద్భుతంగా ముందుకు సాగుతుందని ఇలానే మా వంతుగా హరిత సేనని తోడ్పడుతామని తెలియజేశారు.

# సుదర్శన సహిత నూతన శిఖర కలశ ప్రతిష్ట

## మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల నీలగిరి వార్త.

పరకాల నియోజకవర్గం దామెర మండలం ఊరుగొండ లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న నూతన సుదర్శన చక్ర సహిత శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవాలలో బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వీరి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అన్నారు.

# మా ప్రాంత అభివృద్ధి పట్టించుకున్న నాయకుడు ఒకే ఒక నాయకుడు మదన్ మోహన్

## ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకట్రామిరెడ్డి.



ఎల్లారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఈ ఎల్లారెడ్డి ప్రాంతం చాలా వెనుకబడ్డ ప్రాంతమని, శాసనసభ్యులు మదన్మోహన్ వచ్చాక ఎల్లారెడ్డి బస్టాండు నూతన నిర్మాణం, వంద పడకల ఆసుపత్రి, ఎల్లారెడ్డి వాకింగ్ ట్రాక్ పెద్ద చెరువు ప్రజల కోసం ఎప్పుడు ఏది అడిగినా కాదనకుండా చేసే నాయకుడు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ అని తెలియజేయడం జరిగింది.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న నేతలు





తాండూరు / మే 14 :

తాండూరులో జరిగిన వివిధ వివాహ వేడుకల్లో రాజకీయ నేతలు పాల్గొన్నారు. బుధవారం తాండూరు డివిజన్ పరిధిలో జరిగిన వివాహాలకు వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పట్టణం లోని జే ఎం ఎస్ పంక్షన్ హాల్లో జరిగిన రిపోర్టర్ లక్ష్మన్ అన్న కొడుకు అక్షయ్, లక్ష్మిదేవి పెళ్లి వేడుకల్లో నేతలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ కమీషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్ పటేల్, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.